అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో ధోనికి మూడోస్థానం

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల అధ్యాపకులు

హయత్‌నగర్, నవంబర్ 11 : ఓయూ సింథటిక్ ట్రాక్‌లో ఈనెల 9న నిర్వహించిన ఇంటర్ కాలేజియేట్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ పోటీల్లో హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బీఏ మొదటి సంవత్సరం విద్యార్థి ధోని మూడోస్థానంలో నిలిచినట్లు సోమవారం తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ మైదానంలో 5వేల మీటర్ల రేసులో విద్యార్థి ధోని మూడోస్థానం సాధించాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అనిత, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థిని అభినందించారు.

రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ అరుణ

సైదాబాద్, నవంబర్ 11 : సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఆస్మాన్‌ఘడ్ ఎస్టీ కాలనీ,గాంధీనగర్, కరెంట్ ఆఫీస్ వద్ద చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కాలనీల్లో, బస్తీల్లో అంతర్గత రోడ్ల నిర్మాణాలకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. కొత్తగా సీసీ, బీటీ రోడ్లు వేయటానికి సన్నాహాలు చేస్తున్నామని, రోడ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా అధికారులు జాగ్రత్తలు పాటించాలన్నారు. సీసీ రోడ్ల పనులను సకాలంలో పూర్తిచేసి, స్థానిక ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. జీహెచ్ఎంసీ ఏఈ వెంకన్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, రా జారాం, దిలీప్, రవి, సుభాశ్, నాని, శ్రీరామ్,చందునాయక్, జేపీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పార్కుల సుందరీకరణకు చర్యలు

గోల్నాక, నవంబర్ 11: అంబర్ పేట నియోజకవర్గ వ్యాప్తంగా పార్కుల సుందరీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అంబర్‌పేట ఎమ్మెల్యే వెంకటేశ్ తెలిపారు. సోమవారం గోల్నాక డివిజన్ తులసీనగర్ కాలనీలో రూ.30 లక్షలతో ఆధునీకరించిన పార్కును ఆయన ప్రారంభించారు.

ఒక విజన్‌తో చెరువులు అభివృద్ధి

- గత ప్రభుత్వంలో చెరువుల అభివృద్ధికి రూ.40 కోట్లు కేటాయింపు
- కాంగ్రెస్ ప్రభుత్వంలో మురికి కూపాలుగా చెరువులు
- అల్మాస్‌గూడ పోచ్చమ్మ కుంటను పరిశీలించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

అల్మాస్‌గూడలోని పోచ్చమ్మ కుంట సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట,నవంబర్11: మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న చెరువులను ఒక విజన్‌తో అభివృద్ధి చేశారని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజక వర్గంలోని అల్మాస్‌గూడ పోచ్చమ్మ కుంట సుందరీకరణ పనులను అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి సోమవారం ఆమె పరిశీలించారు. చెరువు చుట్టూ తిరిగి సుందరీకరణ పనులు పూర్తి చేయడానికి ఎంత సమయం పడుతుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా చెరువులలో ఉన్న పూడిక తీయించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెరువులు మురికి కూపాలుగా మారుతున్నాయన్నారు. చెరువులలో ఉన్న గుర్రపు డెక్కను తొలగించే పరిస్థితి లేదని ఆమె మండిపడ్డారు. బాలాపూర్ మండలంలోనే 42 గొలుసు కట్టు చెరువులు ఉన్నాయని గుర్తు చేశారు. అన్ని చెరువుల లోకి మురుగు నీరు వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. చుట్టూ పక్కల కాలనీ వాసులకు దుర్గంధం వస్తుందని కాలనీ వాసుల నుంచి ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. చెరువులలోకి మురుగు నీరు పోకుండా ఎస్ ఎన్‌డీపీ నాలాల ద్వారా బయటకు పంపిచామన్నారు. పోచ్చమ్మ కుంటను గత ప్రభుత్వం లోనే రూ.2కోట్లు మంజూరు చేసి సుందరీకరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. త్వరగా పనులు పూర్తి చేయకుండా మధ్య లోనే నిలిపి వేశారన్నారు. సుందరీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆమె అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. చెరువులలో గుర్రపు డెక్కను తొలగించి సుందరీకరణ పనులు పూర్తి చేయాలన్నారు. మహేశ్వరం నియోజక వర్గం లో 11చెరువులను సుందరీకరణ పనులు చేపట్టామన్నారు. గతంలో రూ.40కోట్లతో సుందరీకరణ పనులు చేపట్టినట్లు ఆమె గుర్తు చేశారు. కొన్ని చెరువులను సుందరీకరణ పనులు పూర్తి చేయగా కొన్ని చెరువులు మధ్యలో ఉన్నాయన్నారు. చెరువుల అభివృద్ధి రాజకీయ కోణంలో కాకుండా ప్రజల అవసరాల రీత్యా మూడాలన్నారు. కార్పొరేటర్ సంరెడ్డి స్వప్న వెంకట్‌రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, డీఈ యాదయ్య, ఏఈ వినీల్ గౌడ్, టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జావలిన్ త్రోలో అఖిలకు స్వర్ణం

ఆర్కేపురం, నవంబర్ 10 : ఉస్మానియా విశ్వ విద్యాలయంలో నిర్వహించిన ఇంటర్ కళాశాల అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ ఫర్ మెన్, ఉమెన్ 2024-5లో పోటీలలో కొత్తపేటలోని శివాని మ హిళా కళాశాలలో డిగ్రీ చదువుతున్న కుర్ర అఖిల జావలిన్ త్రో 36 మీటర్ల పందెంలో స్వర్ణ పతకం సాధించినట్లు కళాశాల చైర్మన్.డా.పి.రామ్‌రెడ్డి, సెక్రటరీ వేదిరే సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అఖిలను పలువురు అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యత్తులో అఖిల దేశం తరపున ఆడాలని ఆకాంక్షించారు. తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థినులను చదువుతోపాటు క్రీడా రంగంలో ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత తదితరులు ఉన్నారు.

జబ్బార్‌గూడలో సదర్ ఉత్సవాలు

సదర్ ఉత్సవాల్లో పాల్గొన్న పర్వతాల్ యాదవ్, లింగం యాదవ్

కందుకూరు, నవంబర్ 11 : మండల పరిధిలోని జబ్బార్‌గూడ గ్రామంలో సదర్ ఉత్సవాలను నిర్వహించారు. యాదవ్‌లంతా సమష్టిగా ఉంటూ దున్నపోతుల విన్యాసాలను నిర్వహించారు. గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్లంపల్లి సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి యాదవ సంఘం మండల అధ్యక్షుడు పసుపుల పర్వతాల్ యాదవ్, ఎల్లంపల్లి లింగం యాదవ్ పాల్గొన్నారు. నృత్యాలు, దున్నపోతుల విన్యాసాలు పలువురిని ఆకట్టుకుంది. రానున్న ఎన్నికల్లో రాజకీయంగా యాదవుల సత్తాను చాటాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కన్నయ్యగారి బాల్‌రాజ్ యాదవ్, నర్ల నర్సింహ యాదవ్, నర్ల రామకృష్ణ యాదవ్, జాజుల భిక్షపతి యాదవ్, నర్ల హన్మంత్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, పాల జనార్దన్ యాదవ్ పాల్గొన్నారు.

ప్లైఓవర్ రోడ్లను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతాం

అండర్‌పాస్ రోడ్డుకు వేస్తున్న చిత్రాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, నవంబర్ 11: ప్లైఓవర్లు, అండర్‌పాస్ రోడ్లలో ప్రయాణించే వాహనదారులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. ఎల్బీనగర్ రింగ్‌రోడ్డులోని అండర్‌పాస్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న గోడలపై వేస్తున్న అందమైన చిత్రాలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అండర్‌పాస్‌కు వేస్తున్న చిత్రాలు వాహనదారులు, ప్రజలకు కనువిందు చేస్తాయన్నారు. చింతలకుంట అండర్‌పాస్‌తో పాటు నాగోల్ బ్రిడ్జికి త్వరలో అందమైన చిత్రాలను వేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో పూర్తిస్తాయిలో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి, నాయకులు మధుసాగర్, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీస్ కమిటీ సభ్యులు సహకరించాలి

సమావేశంలో పాల్గొన్న డీసీపీ పాటిల్‌కాంతిలాల్ సుభాశ్, పీస్ కమిటీ ప్రతినిధులు

సైదాబాద్, నబంబర్ 11: పీస్ కమిటీ ప్రతినిధులు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని సౌత్‌ఈస్ట్ జోన్ డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాశ్ అన్నారు. సోమవారం చంపాపేట భరత్ గార్డెన్‌లో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాల అణిచివేతకు, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు తీసుకొనే నిర్ణయాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించాలన్నారు. డ్రగ్స్‌పై యువతకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా ప్రతి ఒక్కరూ వారి కదలికలపై నిఘాను పెట్టి నియంత్రణ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సౌత్‌ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ స్వామి, సైదాబాద్ డివిజన్ ఏసీపీ వెంకన్న నాయక్, ఇన్‌స్పెక్టర్ రాఘవేందర్, డీఐ ఆనంద్ కుమార్, పీస్ కమిటీ ప్రతినిధులు ఎం.ఏ రషీద్, నారాయణరెడ్డి, శర్మ, అమ్జద్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును పునరుద్ధరించండి

మన్సూరాబాద్, నవంబర్ 11: ఎల్బీనగర్, మన్సూరాబాద్ డివిజన్ ఆటోనగర్ మీదుగా పాత పోచంపల్లికి వెళ్లే రోడ్డును పునరుద్ధరించాలని కోరుతూ శ్రీరామ్‌నగర్ కాలనీ అధ్యక్షుడు కొప్పుల ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రోడ్డు, భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్‌కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కొప్పుల ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే పాత పోచంపల్లి రోడ్డును పునరుద్ధరించడం ద్వారా కామినేని చౌరస్తా నుంచి విజయవాడ జాతీయ రహదారికి వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని తెలిపారు.

సగరుల అభివృద్ధికి కృషి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పరి శేఖర్ సాగర్

బడంగ్‌పేట, నవంబర్11: సగరులు రాజ్యాధికారం దిశగా పయనించాలని రాష్ట్ర సగర సంఘం అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్ అన్నారు. అల్మాస్‌గూడలోని సీవైఆర్ ఫంక్షన్ హాల్‌లో రంగారెడ్డి జిల్లా సగర సంఘం ఎన్నికలు ఆయన సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్ సాగర్ మాట్లాడుతూ ప్రభుత్వం సగరుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సగరులు ఆర్థికంగా, రాజకీయంగా వెనుక బడి ఉన్నారన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం చేయూత నివ్వాలన్నారు. జిల్లా పరిధిలోని అన్ని గ్రామ కమిటీలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ముత్యాల హరికిషన్, ప్రధాన కార్యదర్శిగా గొర్క సత్యం సగర, కోశాధికారి వడ్ల కొండ కుమార స్వామి, యువజన సంఘం అధ్యక్షుడు సురేశ్, ప్రధాన కార్యదర్శి మహేందర్ సగర తదితరులు పాల్గొన్నారు.

సగర సంఘం నూతన కమిటీ ఎన్నిక..

రంగారెడ్డి జిల్లా సగర సంఘం అధ్యక్షుడిగా సతీశ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్ సగర, కోశాధికారిగా నగరాల సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యువజన సంఘం అధ్యక్షుడిగా చింతల రవి, ప్రధాన కార్యదర్శిగా మోడల సాయికుమార్ సగరలను ఎనుకున్నారు.

స్నేహపురి కాలనీ సీనియర్ సిటిజన్స్ నూతన కార్యవర్గం

నూతన కార్యవర్గ సభ్యులు

ఎల్బీనగర్, నవంబర్ 11: స్నేహపురికాలనీ సీనియర్ సిటిజన్స్ ఫోరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. స్నేహపురికాలనీ సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడిగా కేవీఆర్ ఎస్ మూర్తి, ఉపాధ్యక్షురాలుగా కల్యాణి, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీకాంతరావు, సంయుక్త కార్యదర్శిగా శ్రీనివాసరావు, క్రీడా కార్యదర్శిగా సత్తిరెడ్డి, సాంస్కృతిక కార్యదర్శులుగా హేమసుందర్‌రావు, కాళీబాబు, కోశాధికారిగా జనార్దన్‌రెడ్డి , కార్యవర్గ సభ్యులుగా విజయలక్ష్మి, శ్యాంసుందర్ మూర్తి, నారాయణరెడ్డి, లక్ష్మి , ముఖ్య సలహాదారులుగా కృష్ణమూర్తి, సుధాకర్‌రెడ్డి, పిచ్చిరెడ్డి ఎన్నికయ్యారు.

గుర్తింపు లేని కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

ఆర్కేపురం, నవంబర్ 11 : ఆర్కేపురం డివిజన్ అష్టలక్ష్మి దేవాలయం పక్కన ఉన్న మోగా మోర్ భవనంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నడుపుతున్న గుర్తింపు లేని కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ప్రొటెక్షన్ ఫర్ టైర్స్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ (పీఆర్ఐఏ) రాష్ట్ర అధ్యక్షుడు మేకల వెంకట్ రెడ్డి సోమవారం విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోగా మోర్ భవనంలో నానో కళాశాల, తపస్య, ఆకాశ్ కళాశాలలు ఒకటే భవనంలో నడుపుతున్నారని, ఒకే విద్యార్థి తపస్య కళాశాలలో అడ్మిషన్స్ తీసుకొని అక్కడ ఫీజు చెల్లించి ఆకాశ్ కళాశాలలో కూడా రెండు చోట్ల ఫీజు చెల్లించడం వలన విద్యార్థులు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఆకాశ్ కళాశాలకు ఎలాంటి గుర్తింపు లేదని, తపస్య కళాశాల ముసుగులో ఆకాశ్ వాళ్లు అక్రమంగా నడుపుతున్నారని చెప్పారు. అదే విధంగా నానో కళాశాలకు సైతం ఎలాంటి అనుమతిలేకుండా బహిరంగంగా ఇంటర్మీడియట్ కళాశాలను నడుపుతూ విద్యార్థులు జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపించారు. అధికారులు వెంటనే స్పందించి వాటిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

అజయ్ కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా

తల్లి సరోజకు చెక్కును అందజేస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి, కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, నవంబర్ 11 : హయత్‌నగర్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ గేటు మీద పడి మృతిచెందిన విద్యార్థి అజయ్ కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెక్కును రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అందజేసినట్లు సోమవారం తెలిపారు. బీఆర్ఎస్ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థి అజయ్ తల్లిదండ్రులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని రవీందర్‌గౌడ్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని విద్యార్థి తల్లి సరోజ కలువగా ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును అందజేశారు. డీఈఓ సుశీందర్ రావు, హయత్‌నగర్ మం డల నాయకులు బండారి భాస్కర్, మధు పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలి



మెగా హెల్త్ క్యాంపులో పాల్గొన్న శివ స్వామిజీ, జగిని శ్రీనివాస్‌గుప్తా

ఆర్కేపురం, నవంబర్ 11 : శ్రీశైవ క్షేత్ర ఫీఠాధిపతులు శివ స్వామిజీ జయంత్యుత్సవంలో భాగంగా సోమవారం శ్రీశైవ క్షేత్రం కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎల్‌వి.కుమార్, నేషనల్ మేనేజింగ్ డైరెక్టర్ అయిత హైమ, మేనేజర్ కోటేశ్వర్‌రావు, వాసవి ఇంటర్నేషనల్ పరివార్ అధ్యక్షుడు జగిని శ్రీనివాస్ గుప్తా నేతృత్వంలో శ్రీశైవ క్షేత్ర వనితాశక్తి ఇంటర్నేషనల్, దేవి దేవతల చిత్ర పటాల పరిరక్షణ సమితి, ధర్మోరక్షతి రక్షితట్రస్ట్, హిందూ ధర్మదీక్ష సేవక్ సంస్థల ఆధ్వర్యంలో ఆర్కేపురంలోని శ్రీ శైవ క్షేత్ర పీఠంలో శైవ క్షేత్రంలో ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాసచారి, చక్రపాణి, నగేశ్, సాంబమూర్తి, రమణయ్య, ఉదయ్, శ్రీనివాస్, ఆనంద్, అంజయ్య పాల్గొన్నారు.

సర్వేకు ప్రజలు సహకరించాలి

కందుకూరు, రాచలూరులో సర్వేను పరిశీలిస్తున్న గీత

కందుకూరు, నవంబర్ 11 : సమగ్ర కుటుంబ సర్వేను వేగవంతంగా నిర్వహించాలని ఇన్‌చార్జి మండల అభివృద్ధి అధికారి గీత సూచించారు. మండల పరిధిలోని రాచలూరు, బేగంపేట్ గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను ఆమె పరిశీలించారు. ఎన్యూమరేటర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో 35 గ్రామ పంచాయతీల్లో 132 మంది ఎన్యూమరేటర్లు పని చేస్తున్నట్లు తెలిపారు.17,636 కుటుంబాలను గుర్తించినట్లు పేర్కొన్నారు.1590 కుటుంబాల సర్వేను పూర్తి చేసినట్లు వివరించారు. సర్వేలో అలసత్వం వహించవద్దని పేర్కొన్నారు. త్వరగా సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్యూమరేటర్లు చూడాల్సిన బాధ్యత ఉందని చెప్పారు.

పార్కు స్థలాన్ని పరిరక్షించాలి

మన్సూరాబాద్, నవంబర్ 11: మన్సూరాబాద్ డివిజన్ పరిధి ప్రగతినగర్‌కాలనీలోని పార్కు స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ సోమవారం కాలనీవాసులతో కలిసి జీహెచ్ఎంసీ హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ యాదయ్యకు కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రగతినగర్‌కాలనీలోని పార్కు స్థలం తమదేనంటూ కొందరు వ్యక్తులు తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించారన్నారు. సదరు దస్తావేజులను అడ్డుపెట్టుకుని పార్కు స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారన్నారు. ఇప్పటికే పార్కు స్థలంలో ప్రజల సౌకర్యార్థం రూ. 15.25 లక్షలతో ఓపెన్‌జిమ్‌ను ఏర్పాటు చేసేందుకు పనులు ప్రారంభించారన్నారు. ఓపెన్‌జిమ్‌ను ఏర్పాటు చేయవద్దంటూ కాలనీవాసులను బెదిరింపులకు గురి చేస్తున్నారని.. స్థలం విషయంలో సమగ్రమైన విచారణ చేపట్టాలని కోరారు. కాలనీవాసులు విద్యాసాగర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాంరెడ్డి, వెంకటేశ్వరరావు, సైదిరెడ్డి, సతీష్‌గోయల్ పాల్గొన్నారు.

డీసీ యాదయ్యకు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

ఆలయాల్లో కార్తీక మాస పూజలు

మన్సూరాబాద్, నవంబర్ 11: కార్తీక సోమవారం సందర్భంగా శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని పరమశివుడికి పూజలు నిర్వహించారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి సహారాస్టేట్స్‌కాలనీలోని శ్రీల లితా నాగలింగేశ్వర స్వామి దేవాలయం, సెంట్రల్‌బ్యాంకు కాలనీలోని శ్రీ ఉమానాగ లింగేశ్వర స్వామి దేవాలయం, నాగోల్ డివిజన్ పరిధి శ్రీదుర్గాదేవి దేవాలయంతో పాటు

పూజలు నిర్వహిస్తున్న భక్తులు

తదితర ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కందుకూరు, నవంబర్ 11: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన కందుకూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ సైదులు కథనం ప్రకారం.. గోవిందయ్యపల్లి గ్రామానికి చెందిన కంబాలపల్లి మల్లేశ్ (34) జిల్లెల్లగూడ గ్రామంలో ఉంటూ అప్పుడప్పుడు గ్రామానికి వస్తూ వెళ్తుంటాడు. ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో కారులో వెళ్తుండగా.. కొత్తగూడ గేటు సమీపంలోకి రాగానే కడ్తాల్ వైపు వెళ్తున్న బొలెరో వాహనం ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలతో మల్లేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆర్కేపురం, నవంబర్ 11 : జైన్‌మందిర్, శివగంగ కాలనీ, యాదవనగర్, గొట్టేటి, హయత్‌నగర్, రాక్‌హిల్స్, లక్ష్మీగణపతి, హై కోర్టు కాలనీ, పోస్ట్ ఆఫీస్, స్టేడియం, చిత్రలేఅవుట్, మదర్‌డెయిరీ, ఇంద్రానగర్, తట్టిఅన్నారం 11కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం ఈ దిగువ తెలిపిన ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్‌నగర్ విద్యుత్‌శాఖ డీఈ కె.కె.రామకృష్ణ తెలిపారు. జైన్‌మందిర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు మారుతీనగర్ రోడ్డు నెం.2,3,4,5,6,7, బాబు కాంప్లెక్స్, రఘునాథ స్కూల్ లైన్, జైన్‌మందిర్, గురుమందిర్, కొత్తపేట ప్రభుత్వ పాఠశాల, చైతన్య స్కూల్ పోస్టాఫీస్, చర్చి గల్లీ పరిసర ప్రాంతాలు, శివగంగ ఫీడర్ పరిధిలో శివగంగ కాలనీ, ఎన్టీఆర్‌నగర్ పేస్-3, భరత్‌నగర్, ఐటీఐ వీధి, రాజీవ్‌గాంధీనగర్, శివమ్మనగర్, శ్రీ శంకర్‌నగర్ కాలనీ, సరీస్ ప్రధాన రహదారి పరిసర ప్రాంతాలు, యాదవనగర్ ఫీడర్ పరిధిలో అల్కాపురి, సాయిబాబా దేవాలయం, యాదవనగర్, లలితానగర్ పరిసర ప్రాంతాలు, గొట్టేటి ఫీడర్ పరిధిలో రాక్‌టౌన్ రోడ్డు నెం.1,2,3, సాయినగర్, లలితానగర్ పరిసర ప్రాంతాలు, హయత్‌నగర్ ఫీడర్ పరిధిలో శ్రీనివాస కాలనీ, పద్మావతి కాలనీ, ఫాతిమ నగర్, శాంతివనం టౌన్‌షిప్, ప్రభుత్వ పాఠశాల, బాగ్‌హయత్‌నగర్, జీ స్కూల్ పరిసర ప్రాంతాలు, రాక్‌హిల్స్ ఫీడర్ పరిధిలో అరుణోదయ కాలనీ, కోఆపరేటివ్ బ్యాంక్ కాలనీ, జె.పి. ఎన్‌క్లేవ్, మల్లికార్జున్‌నగర్ మన్సూరాబాద్, ప్రశాంత్‌నగర్, రాక్‌టౌన్ కాలనీ, సాయినగర్ కాలనీ, శ్రీసాయినాథ్ కాలనీ, శ్రీనివాస కాలనీ పరసర ప్రాంతాలు, లక్ష్మీగణపతి కాలనీ ఫీడర్ పరిధిలో జ్యోతిపురం, లక్ష్మీగణపతి కాలనీ, అన్నవరం సత్యనారాయణ కాలనీ, ఆర్ఎన్ఆర్-పీహెచ్-1, పీహెచ్-2, తట్టిఅన్నారం ఎస్సీ కాలనీ పరిసర ప్రాంతాలు, హైకోర్టు కాలనీ ఫీడర్ పరిధిలో ఆటోసాయినగర్, సుష్మసాయినగర్, ద్వారకామయినగర్ పరిసర ప్రాంతాలు, పోస్టాఫీస్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు డీసీబీ బ్యాంక్, కమలానగర్ రోడ్డు నెం.3,4,5, డెంటల్ కళాశాల పరిసర ప్రాంతాలు, స్టేడియం ఫీడర్ పరిధిలో ప్రగతినగర్, ఎస్‌బీహెచ్ వీ-1,2, గుజరాత్‌గల్లీ, డీమార్ట్ వెనుక ప్రాంతం, వైట్‌హౌస్, డాక్టర్స్ కాలనీ పరిసర ప్రాంతాలు, చిత్రాలేఅవుట్ ఫీడర్ పరిధిలో చిత్రాలేఅవుట్, సిరినగర్ పరిసర ప్రాంతాలు, మదర్‌డెయిరీ ఫీడర్ పరిధిలో దీర్‌పార్కు, బాలాజీనగర్, యల్లారెడ్డి కాలనీ, లెక్చరర్ కాలనీ పరిసర ప్రాంతాలు, ఇంద్రనగర్ ఫీడర్ పరిధిలో ఇంద్రనగర్, అనితనగర్, ప్రగతినగర్, రాఘవేంద్ర కాలనీ, తంగ్రీల్లా హోమ్స్ పరిసర ప్రాంతాలు, తట్టిఅన్నారం ఫీడర్ పరిధిలో తట్టిఅన్నారం, జీవీఆర్ కాలనీ, కుత్బుల్లాపూర్, తిమ్మాయిగూడ, మర్రిపల్లి పరిసర ప్రాంతాల్లో విద్యుత్‌ను నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు.

ఆస్మాన్‌ఘడ్ సబ్ స్టేషన్ పరిధిలో ..

సైదాబాద్,